ఎల్ఆర్ఎస్ చెల్లింపుల గడువును పెంచాలి

● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వనపర్తి ప్రతినిధి మార్చి 22 ప్రభాతవార్త: మార్చి నెల కావడం తో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఉండే ఇన్కమ్ టాక్స్ ఇబ్బం దులను దృష్టిలో ఉంచుకొని ఎల్ఆర్ఎస్ చెల్లింపులను ఏప్రిల్ నెల వరకు పొడిగించాలని వనపర్తి శాసనసభ్యులు తుడి మేగా ండ్డి కోరారు. శనివారంఅసెంబ్లీ సమావేశంలో భాగంగా పెబ్బేరు సంత,వనపర్తిలో దేవాలయ భూములు,అల్లంపూర్ మానవ పాడులో కృష్ణానదిని కబ్జా చేసిన కబ్జాదారులపై చర్యలు తీసు కోవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను అయన కోరారు. హైదరాబాద్ మహానగరంలో ఇచ్చినటువంటి ఓటిఎస్ పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలు అన్ని మున్సి పాలిటీలకు కూడా వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటిపారుదలకు సంబంధించి డి8, డి5, బుద్ధారం రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాలలో చివరి ఆయకట్టు వరకు నీరు చేరడం లేదని దీనిని దృష్టిలో ఉంచుకొని కాలువలలో పేరుకుపోయిన సిల్టును తొలగించాలని ఆయన కోరారు. పెబ్బేరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా మారుస్తూ మరికొన్ని కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో బైపాస్ రోడ్డు క, ఖాన్ చెరువు కెనాల్ నిర్మాణాలకు సంబంధించి అటవీశాఖ అనుమతుల సమస్య ఉందని సమస్యను వెంటనే పరిష్కరిం చాలన్నారు. జెఎన్‌టియు యూనివర్సిటీతో పాటు నియోజక వర్గంలోని పలు ఎస్సీ,ఎస్టీ,బిసి మైనారిటీ వసతి గృహాలు కళాశాలలు అద్దె భవనాలలో ఉన్నాయని వాటికి సొంత భవనా లను ఏర్పాటు చేయాలన్నారు.

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి

● పచ్చదనం పెంపొందించాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

● కలెక్టరేట్లో ప్రపంచ జల వనరుల దినోత్సవం

జల వనరుల బుక్లెట్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

మహబూబ్‌నగర్ బ్యూరో,మార్చి 22 ప్రభాతవార్త: భూగర్భ జల వనరు లను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం జిల్లా భూగర్భ జలవనరుల శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మంది రంలో ప్రపంచ జలవనరుల దినోత్సవం 2025 సందర్భంగా ఎంపిడిఓలు, తహశీల్దార్‌లు, ఎంపిఓలకు నిర్వహించిన వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం హిమానీనదాల సంరక్షణ అనే అంశంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ నీటి దినోత్సవంలో భాగంగా భూగర్భ జలాలు వెలికితీత నియమాలు 2023 నీటి సంరక్షణ, స్థిరమైన నీటి నిర్వహణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి వివిధ వాటాదారులు, అధికారులు సభ్యులను ఒకచోట చేర్చి వర్క్ షాప్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెరువులు, కుంటలు నుండి వాటర్ తోడేయడం, ఆటోమేటిక్ స్టార్టర్‌లు వినియోగంతో నీటి వృదా చేయడం జరుగుతుందని, జల వనరుల నిర్వహణ,సంరక్షణ పై అవగాహన అవసరం అన్నారు. "నీటిని సృష్టించలేము కాని సంరక్షించుకోగలం" అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి అన్నారు. ఇష్టారాజ్యంగా జల వనరులు,భూగర్భ జలాల సంరక్షణ నిబంధనలు పై తహశీల్దార్ లు,ఎం.పి.డి. ఓ.లు,ఎం.పి. ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. నీటి వృధా అరికట్టాలని, వర్షపు నీటి సంరక్షణ స్ట్రక్చర్‌లు నిర్మాణం పై కూడా దృష్టి పెట్టాలని అన్నారు. అదే విధంగా నాటిన మొక్కలు సంరక్షించాలని, ప్రతి సంవత్సరం పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్‌లు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీ స్థలాల్లో ల్యాండ్ స్కేపింగ్ తో పచ్చదనం పెంపొందించేలా మొక్కలు పెంచాలని అన్నారు. మంచి గార్డెన్, గ్రీనరీ పెంపునకు కృషి చేసిన అధికారులకు అవార్డు అందించనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ భూగర్భ జలాలు ప్రాధాన్యత గురించి వివరిస్తూ భూగర్భ, ఉపరితల జలాల వెలికి తీత,వాడకం నియంత్రణకు,జల సంరక్షణ,వృక్షాలు రక్షణ,భూమి,పర్యావరణ సంరక్షణకు టి.జి. వాల్టా చట్టం 2002 ప్రకారం నిబంధనలు అమలు చేయాలని సూచించారు. జిల్లాలో బాలానగర్, మిడ్జిల్ ,నవాబ్ పేట,రాజ పూర్ ప్రాంతాల్లో భూగర్భ జలాల వెలికితీత అధిక స్థాయిలో ఉందని తెలిపారు. టి.జి.వాల్టా 2002సెక్షన్ 8,సబ్ సెక్షన్ (2) ప్రకారం భూగర్భ జల వనరుల కు సంబంధించి బోర్ వెల్ లు తవ్వుటకు, బోర్,ట్యూబ్,హ్యాండ్ పంప్‌కు ప్రతి వ్యవసాయ,గృహ యజమాని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇందుకు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శికి, పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్ కు నిర్ణీత ప్రోపార్మా లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. భూగర్భజల వనరుల శాఖ వనరుల శాఖ అభిప్రాయం తీసుకుని రిజిస్ట్రే షన్ వేస్తారని అన్నారు రిగ్ లు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు మౌలిక వసతులు, ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్, పరిశ్రమలు, బల్క్ వాటర్ ట్యాంకర్, మైనింగ్ ప్రాజెక్ట్‌లు టి.జి.వాల్టా చట్టం ప్రకారం భూగర్భ జల వనరుల శాఖ ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని అన్నారు.భూగర్భ జల వనరుల శాఖడి.డి. రమాదేవి మాట్లా డుతూ నీటి వెలికితీత నియమాలు, నిర్వహణ, ప్రాముఖ్యత గురించి అవగా హన కల్పించారు. నీటి వనరులు వృక్షముల పరిరక్షణ భూగర్భ, భూ ఉపరితల నీటిని సమర్థవంతంగావినియోగించుటద్వారా భూమి జలవనరుల పర్యావరణ ధ్యేయంగా వాల్టా చట్టం రూపొందించినట్లు తెలిపారు. తెలం గాణ రాష్ట్ర భూగర్భ జల శాఖ భూగర్భ జలాల వెలికితీతకు సంబంధించిన విధి విధానాలను పరిష్కరించేందుకు నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించ బడింధని తెలిపారు. వాల్టా చట్టం ప్రకారం రాష్ట్రంలో భూగర్భజలాల వెలికి తీతను క్రమబద్ధీకరించడానికి భూగర్భజలాల పరిరక్షణకు తెలంగాణ రాష్ట్ర భూగర్భజలాల వెలికితీత నియమాలు, 2023 నియమాలను జారిచేసినట్లు

తెలిపారు.వీటి ప్రకారంభూగర్భజలాలను వినియోగించే వారు భూగర్భ జలశాఖ నుండి విధిగా నిరభ్యంతర పత్రం (ఎన్ఓసి) పొందాలి.1. వాణిజ్య పరమైన ఉపయోగం 2) పరిశ్రమలకు వినియోగం3) మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు 4) మైనింగ్ ప్రాజెక్టులు 5) ట్యాంకుల ద్వారా నీటి సప్లై, 6) పట్టణాల్లోని నివాస అపార్ట్‌మెంట్‌లు / గ్రూప్ హౌసింగ్ సొసైటీలు / ప్రభుత్వ నీటి సరఫరా ఏజెన్సీలు నెలకు 25000 లీటర్ల పైబడి వినియో గించే వారికి భూగర్భ జలాలను వాడుకునే అన్ని పరిశ్రమలు నిబంధనలకు అనుగుణంగా రుసుమును చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. భూగర్భ జలాల వెలికితీత కోసం నిబంధనల ప్రకారం షరతులతో కూడిన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసి)జారి చేయనున్నట్లు తెలిపారు. సమర్థ వంతమైన అమలు కోసం విజిలెన్స్ కమిటీ:ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూగర్భ జలాల అక్రమ వెలికితీత రవాణాకు పాల్పడే యంత్రాలు లేదా వాహనాన్ని సీజ్ చేయడానికి జిల్లాలోనికి నిబంధనల ప్రకారం అధీకృత అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు .ప్రపంచ జలవనరుల దినోత్సవం 2025 బుక్ లెట్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లాలో నీటి సంరక్షణ స్థిరమైన నీటి నిర్వహణలో గణనీయమైన కృషి చేసిన వ్యక్తులు, పాఠశాలలు కమ్యూనిటీ సమూహాలను గుర్తించి కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి.అర్.డి. ఓ నర్సింహులు,డి.ఎఫ్. ఓ సత్యనారాయణ,జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్,డిపిఆర్ఓ శ్రీనివాస్, భూగర్భ జలశాఖ జియాలజిస్ట్‌లు లావణ్య, ధీరజ్ కుమార్, ద్వారకానాథ్, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

నీటి పొదుపుపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీరంగాపూర్, మార్చి 22 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండల పరిధిలోనీ తాటిపాముల గ్రామం యుపియస్ పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయ బృందం నీటి ఆవశ్యకతను వివరిస్తూ బ్లాక్ బోర్డ్‌పై చిత్రం వేసివిద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టును పదిలంగా వాడుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఇంటి దగ్గర గాని ఎక్కడైనా గాని నీటిని వృధా చేయకుండా చూసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ నీరు అనేదిచాలా అత్యంత విలువైనదని, సమస్తజీవరాశికి నీరు అవసర మన్నారు. నీటిని వృధా చేస్తే భవిష్యత్తులో నీరు అందక ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, అరుణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నీటిని రక్షించు.. ప్రకృతిని ప్రేమించు

బిజినేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త: ఈ విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ప్రాణా ధారం అని, నీరు ఎక్కడ ఉంటే అక్కడ ఆహ్లాదం వెల్లివిరుస్తుంది అని బీసీ సంఘం నాయకులు గంగనమోని శివ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 2010,11 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గంగన మోని శివ మాట్లాడుతూ ఇప్పుడు మనం సంరక్షించే ఒక్కొనీటి బొట్టు భవిష్యత్తు అవసరాలను తీరుస్తుంది అన్నారు. వృధాగా పోయే వర్షపు నీటిని ఒడిసి పట్టి అట్టి నీటిని సంరక్షించుకుంటే భూగర్భ జలసంపద పెరుగుతుందని వివరించారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఐదేళ్లుగా ప్రయాణికులకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శాశాని సంతోష్ జాజాల ఆంజనేయులు, శీర్ణం పరమేష్ రాములు, జానీ ప్రసాద్, భాస్కర్ రెడ్డి, వీరస్వామి రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలం అత్యంత విలువైన సహజ వనరు

బిజినేపల్లి, మార్చి22 ప్రభాతవార్త: సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు అనేక రంగాలలో జల వనరు అవసరం ఉందని, భూగర్భ జలం అత్యంత విలువైన సహజ వనరు అని జిల్లా భూగర్భ జలశాఖ అధికారి లింగస్వామి అన్నారు. నంది వడ్డెమాన్ రైతు వేదికలో శనివారం అంతర్జా తీయ నీటి దినోత్సవం సందర్భంగా నీటి ఆవశ్యకత, నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. పల్లెకైనా, నగరానికైనా నీటి వనరులు ఎంతో అవసరమని ,అభివృద్ధి విస్తరణకు కూడా నీరే ప్రధానం అన్నారు. పెరుగుతున్న జానాభాకు అనుగుణంగా, నీటి అవసరం పెరుగు తుంది అని చెప్పారు. ఏవో నీతి రెడ్డి మాట్లాడుతూ రైతులు తక్కువ నీటి వినియోగం పంటలను సాగు చేయాలని అన్నారు. ప్రధానంగా ఆరుతడిలో వరిసాగు చేపటితే తెగుళ్ల బెడద తగ్గడంతో పాటు మంచి దిగుబడి. వస్తుందని తెలిపారు. కిలో వరి పండించేందుకు సరాసరి 2500 లీటర్ల నీటి నుంచి 3 వేల లీటర్ల నీటిని వాడుకోల్సి వస్తుందన్నారు. నీటి వృథాను అరికట్టి అవసరం మేరకు వినియోగించుకుంటేనే భవిష్యత్ తరాలకు మంచినీటిని పుష్కలంగా అందించగలమని అన్నారు. వర్షపు నీటి ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకోవాలని సూచించారు. నీటి పొదుపు గురించి వివరించిన విద్యార్థులకు ప్రోత్సహాక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా భూగర్భ జలశాఖ అధికారి పరమేష్, ఏఈవో మధు, హెచ్ఎం హనుమంత్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న అధికారులు

పరీక్ష విధుల్లో అలసత్వం వద్దు

● నాగర్‌కర్నూల్ డీఈఓ రమేష్ కుమార్

పరీక్షల నిర్వహణను అడిగి తెలుసుకుంటున్న డీఈఓ రమేష్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 22 ప్రభాతవార్త: అచ్చంపేట పట్టణంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షలు ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ సూచించారు.అచ్చంపేట పట్టణా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీ చైతన్య, శ్రీ కాకతీయ పాఠశాలల పరీక్ష కేంద్రాల్లో 2వ రోజు జరుగుతున్న పదవ తరగతి హిందీ పరీక్షల నిర్వహణ తీరును శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈఓ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌళిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు.పరీక్షా హాలులోనిరంతర విద్యుత్ సర ఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు.విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలాచూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచా లని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి రెండోవ రోజు పరీక్షలకు మొత్తం 10,551 మంది విద్యా ర్థులు హాజరు కావాల్సి ఉండగా,10,527 మంది విద్యార్థులు హాజరయ్యారని, 99.77 హాజరు శాతం నమోదయ్యిందని, 24 మంది విద్యార్థులు నేటి హిందీ పరీక్షకు గైర్హాజరైనట్లు డీఈవో రమేష్ కుమార్ తెలిపారు. అచ్చంపేట మండల విద్యాధికారి జీవన్ కుమార్, స్ట్రాంగ్ టీచర్ రఘు వర్ధన్ రెడ్డి ఉన్నారు.

తోటి విద్యార్థులతో గొడవపడి..

కేజీబీవీ పాఠశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విద్యార్థిని వైష్ణవి

రాజాపూర్, మార్చి 22 ప్రభాతవార్త: రాజాపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో 8వ తరగతి విద్యనభ్యసిస్తున్న వైష్ణవి అనే విద్యార్థిని తోటి విద్యార్థులతో గొడవ పడి ఆత్మహత్యకు యత్నించిన ఘటన శనివారం చోటుచేసుకుంది. మండల విద్యాధికారి సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం... పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న వైష్ణవి అనే విద్యార్థిని స్నాక్స్ విషయమై వాటిని తింటున్న సమయంలో తోటి విద్యా ర్థులతో గొడవ పడింది. విద్యార్థులు ఒకరికి ఒకరు మాటకు మాట పెరిగడంతో మనస్థాపానికి గురైన వైష్ణవి తన బ్యాగులో ఉన్న కొన్ని మాత్రలు తిని ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న ఎంఈఓ సుధాకర్ పాఠశాలకు చేరుకుని... జరిగిన విషయాన్ని తెలుసుకొని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థిని ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. విద్యార్థిని వైష్ణవికి ఎలాంటి ప్రమాదం లేదని ఆదివారం హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అవుతుందని మండల విద్యాధికారి సుధాకర్ తెలిపారు.

పంటలు ఎండుతున్నాయి మహాప్రభో..

కిష్టారంలో ఎండిపోయిన వారిని చూపిస్తున్న రైతులు

నీళ్లు లేవు.. కరెంటు రాదు.. వరి రైతుల అరిగోస.. మహబూబ్‌నగర్ జిల్లాలో 500 ఎకరాల్లో ఎండిన పంట.. ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకలు

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 22 ప్రభాతవార్త: భూగర్భ జలాలు ఇంకిపోయి బోరు మోటార్లలో నీళ్లు రాక.. పంటలు ఎండి పోతుండడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహ బూబ్‌నగర్ జిల్లాలో 1,25,000 ఎకరాల్లో యాసంగి పంట వేశారు.సుమారు 1400ఎకరాల్లో పంటలకు నీరు సరిపోక ఎండిపో యే దశకు చేరుకుంటున్నది. 500 ఎకరాలకు పైగా పూర్తిగా వరి పంటలు ఎండిపోయాయి. సమయానికి కరెంటు రాక కరెంటు ఉన్న భూగర్భ జలాలు సరిపోక వరి పంటలు ఎండిపో తుండడంతో అన్నదాతలు బోరునా విలపిస్తున్నారు. చేసేదేమీ లేక వరి చేన్లలో పశువులను వదులుతున్నారు. జడ్చర్ల మండలం కిష్టారం గ్రామంలో కరెంటు సరిగా నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు వేల పెట్టుబడి పెట్టి పంటలు ఎండిపోతున్నాయి అంటూ రైతులు వాపోయారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి కరెంటు సరిగా వచ్చేలా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్ మండ ల వ్యవసాయ అధికారులతో కలిసి ఎండిపోతున్న వరి పంటలను పరిశీలించారు. అక్కడ ఉన్న పరిస్థితులు పంటలు ఎందు కు పోవడానికి గల కారణాలను రైతులకు వివరిస్తున్నారు. ముఖ్యంగా భూగర్భ జలాలు తగ్గిపోవడమే ప్రధాన కారణంగా అధికారులు చెబుతున్నారు. అయితే కరెంటు సమస్య కూడా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్

అలంపూర్‌ను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలి

అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్,మార్చి 22 ప్రభాతవార్త: రాష్ట్రంలోనే ఏకైక శక్తిపీఠం కలిగి ఉన్న అలంపూర్ జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని జోగులాంబ తల్లి ఆలయాలు కలిగిన అలంపూర్‌ను పర్యాటక కేంద్రంగా చేయాలని ఎమ్మెల్యే విజయుడు సభాపతి ద్వారా మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శనివారం ఎమ్మెల్యే అలంపూర్ నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించారు. రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన అలంపూర్ ప్రజలకు , ఉద్యోగస్తులకు పక్క రాష్ట్రమైన ఏపీలో ఆరోగ్యశ్రీని వర్తింపజేయాలని సభాపతిని కోరారు. అదేవిధంగా అలంపూర్ నియోజకవర్గంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటికోసం ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని సభాపతి ద్వారా జిల్లా మంత్రి అయినా జూపల్లి కృష్ణారావును కోరారు.

హమ్మయ్యా..


దుందుభి వాగు దోపిడీకి గురి కాకుండా నిలిచిపోయిన తవ్వకాలు

◆ ఆగిపోయిన ఇసుక ట్రాక్టర్ల రద్దీ

◆ ఊపిరి పీల్చుకున్న గ్రామాలు, వాహన చోదకులు

ఉప్పునుంతల,మార్చి 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని మొల్గర, పెద్దాపూర్ సమీపంలో ప్రవేశిస్తున్న దుందుభి వాగు నుంచి గత కొన్నిరోజులుగా ఇసుక రవాణా సాగుతున్నప్పటికీ, హఠాత్తుగా శనివారం ఎక్కడి వాహనాలు అక్కడే స్థబ్దంగా నిలిచి పోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహన చోదకులు, ఆర్టీసీ డ్రైవర్లు హమ్మయ్య అని గుండెలు బాదుకుంటున్నారు. ట్రాక్టర్ల వేగం ఇంత అంత కాదు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహన చోదకులు భయాందోళన గురయ్యాయి.ట్రాక్టర్ల వేగంతో ఆందోళన చెందిన సదగోడు, ఉప్పునుంతల గ్రామాలతోపాటు అచ్చంపేట ఉప్పునుంతల ప్రధాన రహదారిలోని లింగోటంతండా, లింగోటం గ్రామ వాసులకు ఊపిరి పోసుకున్న టయింది. జోరుగా సాగిన ఇసుక రవాణాను శనివారం, ఆదివారం నిలిచిపో వడంతో ప్రజల్లో ఎంతో ఆనందం వెల్లివిరిసింది.ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిలకడ లేకుండా వందలసంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు దుందుభి వాగునుంచి సదగోడు,ఉప్పునుంతల మీదుగా అచ్చంపేటకు పెద్దాపురం,లక్ష్మాపూర్, మామిళ్ళపల్లి మీదు గా తెలకపల్లి, నాగర్‌కర్నూల్ కు వందల సంఖ్యలో అభివృద్ధి పనుల పేరిట అను మతి పొంది వాగులో యంత్రాల ద్వారా ఇసుక తవ్వకాలు శుక్రవారం వరకు జోరుగా కొనసాగి,ఇసుక తరలింపునకు ఏర్పాట్లు చేసిన ఇసుక ట్రాక్టర్లు అకస్మాత్తుగా నిలిచిపోయాయి.వాగులో తిష్ట వేసిన జెసిబీలు జారుకోవడం గమన్హార్హం. వాగులోయంత్రాల ద్వారా ఇసుక తవ్వకాలు జరపడం చట్టాలనుల్లం ఘించడమేనని రెవెన్యూ అధికారులు ప్రకటించడంతో వాగు నుంచి జెసిబి లు జారుకున్నట్లు చాలా మంది చర్చించుకుంటున్నారు. అధికారుల దృష్టి స్థానికంగా ఇసుక తవ్వకాల అంశము చర్చనీయాంశంగా మారడంతో ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. అక్రమ తవ్వకాలపై విచారణ చేపట్టనున్నట్లు సమాచారం.

"ఇంతకాలం నిర్లక్ష్యం.. కానీ ఇప్పుడు ఎందుకీ బ్రేక్?" అనే ప్రశ్నలతో చర్చ జరుగు తోంది. ఈ కథనం ఇంకా మలుపులు తిరగనుంది. అధికారుల చర్యలు, దుందుభి వాగు భవిష్యత్తు ఇవి ఎలా మారతాయో వేచిచూడాలి! ఇలానే కొనసాగితే దుందుభి వాగు పరిసర ప్రాంతాల రైతులకు సాగునీరు అందుతుందని, భవిష్యత్ తరాలకు దుందుభి వాగుఎంతో అండగా నిలిచిన వాగును కొల్లగొట్టడం ఎంతవరకు సమం జసంఅని పలువురు మేధావులు ప్రశ్నించుకుంటున్నారు. నిజమైన ఇండ్ల నిర్మాణం కానీ, ప్రభుత్వ పనుల పేరుటగానే తీసుకున్న ఉపయోగం ఉంది గాని ఏకంగా గుళ్ళు గోపురాలునిర్మిస్తున్నామని మద్దిమడుగు శ్రీఆంజనేయ స్వామి పేరిట అనుమ తులు పొందడంలాంటి అనుమతిపత్రాలు తప్పుదారిలో పోతున్నట్లు నియోజక వర్గంలోనే చర్చనీయాంశగానే మారింది. ఇదేవిధంగా కొనసాగితే కొన్ని రోజులు భూగర్భజలాలుఅడుగంటిపోకుండాఉంటాయనిపలువురుఅభిప్రాయ పడుతున్నారు.

కల్లేపల్లి ప్రభుత్వ పాఠశాలలో
ఏఐ బోధన తరగతులు ప్రారంభం

ఎఐ బోధన తరగతులను ప్రారంభిస్తున్న దృశ్యం

రాజాపూర్, మార్చి 22 ప్రభాతవార్త: రాజాపూర్ మండలం కల్లేపల్లి పాఠశాలలో ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత బోధనా కార్యక్రమం శనివారం యుపిఎస్ కల్లేపల్లి పాంశాలలో ప్రారంభమైంది. ఎఎంఒ శ్రీనివాస్ ,ఎంఇఒ సుధాకర్‌తో కలిసి జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి తల్లి శశికళ రెడ్డి బోధనా తరగతులను ప్రారంభించారు. ఎఐపై శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు ప్రభాకర్ బోధనను పరిచయం చేశారు. ఎఎంఒ మాట్లాడుతూ విద్యలో వెనుకబడిన సిగ్రేడ్ విద్యార్థులు ఎఐబోధనను వినియోగించుకొని మంచి గ్రేడ్ పొందాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.విష్ణువర్ధన్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఆధునికసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బోధన చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు.విద్యార్థులకు ఎఐ ఆధారిత బోధన తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భరత్ కుమార్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కళావతి, రంగారెడ్డిగూడ పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం రఘునందన్ రెడ్డి, పిఆర్‌టియు జనరల్ సెక్రెటరీరాజాపూర్ ఉదయ్‌కుమార్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జోగులాంబ సన్నిధిలో శ్రీమద్ శ్రీశైలం జగద్గురువు

అలంపూర్, మార్చి 22 ప్రభాతవార్త: అలంపూర్ క్షేత్ర ఆలయాలను శ్రీమద్ శ్రీశైలం జగద్గురువు శ్రీశ్రీశ్రీ 1008 చెన్న సిద్ధరామ పండితారాధ్య శివాచార్య గురువు శనివారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అనంతరం ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట ఆలయ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ధర్మకర్తలు విశ్వనాథరెడ్డి ,జయరాముడు, వెంకటేశ్వర్లు, గోపాలు ,సురేంద్ర స్వామి ,వెంకటేశ్వర్లు, పులేందర్ జగదీష్ గౌడ్, వీరశైవ బంధువులు ఉన్నారు.

వాటర్ ట్యాంక్‌ను ధ్వంసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

నవాబుపేట, మార్చి 22 ప్రభాతవార్త : శుక్రవారం వార్త పత్రికలో ప్రచురించిన ప్రభుత్వ వాటర్ ట్యాంక్‌ను ధ్వంసం చేసిన కథనంపై అధికారులు స్పందించి ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకును ధ్వంసం చేసిన గంట రమేష్‌పై అధికారులు ఫిర్యాదు చేయగా నవాబుపేట పోలీసులు కేసునమోదు చేశారు.ప్రభుత్వ కట్టడాలను ప్రభుత్వ ఆస్తులను అక్రమంగా కూలగొట్టిన వాటిని అధికారుల ప్రమేయం లేకుండా తొలగించిన కూలగొట్టడానికి సహకరించిన వారిపైకూడా చట్టపరమైన చర్యలుతీప్రంగాఉంటాయని ఈసందర్భంగా ఎస్సై విక్రం తెలియజేశారు.

ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్, మార్చి 22 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో కుమ్మర సంఘం,అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో తొలి తెలుగు చక్రవర్తి శాలివాహన శక సృష్టికర్త శాలివాహనుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న మాట్లాడుతూ శాలివాహన శకం ఆరంభము నుండే ఉగాది ప్రారంభమైందని అప్పటినుండే మనకు నిజమైన నూతన సంవత్సరమని పండితులు చరిత్ర చెబుతోందన్నారు.అంత గొప్ప మహనీయుని జయంతి ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు. అదేవిధంగా మహబూబ్ నగర్ పట్టణంలో శాలివాహన చక్రవర్తి విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే యెన్నంశ్రీనివాస్ రెడ్డిని ఇప్పటికే కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వి.రామచంద్రయ్య, జిల్లా కోశాధికారి రవి శేఖర్,బీసీ సభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాఅధ్యక్షులు శ్రీనివాస్ సాగర్,జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు సారంగి లక్ష్మికాంత్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మెట్టుగాడి ప్రభాకర్, యాదవ సంఘం అధ్యక్షులు సత్యం యాదవ్, కుమ్మర సంఘం మహబూబ్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు నాగప్ప, ప్రచార కార్యదర్శి రవి కుమార్,సలహాదారులు నరసప్ప,వివిధ కులసంఘాల ప్రతినిధులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా ఆటో ఏర్పాటు

రాజపూర్, మార్చి 22 ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు సమయానికి ఎగ్జామ్ సెంటర్‌కు చేరుకుని పరీక్షలు మంచిగా రాయాలనే సంకల్పంతో రాజాపూర్ మండలం నర్సింగ్ తాండ గ్రామపంచాయతీ ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన 10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉచితంగా ఆటోను ఏర్పాటు చేశారు మాజీ ఉపసర్పంచ్ ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సింగ్ తండా మాజీ ఉపసర్పంచ్ మొగిలి మహిపాల్, జడ్చర్ల మాజీ శాసన సభ్యులు డా.లక్ష్మారెడ్డి, యువ నేత అభిమన్యు రెడ్డిల సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు మొగిలి మహిపాల్ తెలిపారు. ఉచితంగా ఆటోని ఏర్పాటు చేయడం పట్ల పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మహిపాల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెన్నయ్య, యాదగిరి, లక్ష్మయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీమందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం

మందకృష్ణమాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భూత్పూర్,మార్చి 22,ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం మూడు దశాబ్దాల పాటు పోరాడి విజయం సాధించినమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి శనివారం భూత్పూర్ జాతీయ రహదారి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ జాతీయ నాయకుడు పోలె బాలయ్య,ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి సంకలమద్ది యాదయ్య మాదిగతో పాటు జిల్లా నాయకులు బోరింగ్ నర్సింహులు మాదిగ,గడ్డం ప్రేమ్‌కుమార్ మాదిగ,గడ్డం ఎల్లప్ప మాదిగ,గడ్డం రాములు మాదిగ,గడ్డం యాదయ్య మాదిగ,గడ్డం యాదయ్య (జగన్) మాదిగ,మేతరి రాములు మాదిగ,బజారు పరుశురాం మాదిగ,దొబ్బలి శ్రీశైలం మాదిగ, గడ్డం హనుమంతు మాదిగ,మద్దిగట్లరాములు మాదిగ,మేస్త్రీ నర్సింహులు మాదిగ,గడ్డం ఖాదరయ్య మాదిగ,మైలారం శ్రీరామ్,కాన్సిరాం మాదిగ,మేస్త్రీ రామస్వామి మాదిగ,మాజీ మండల అధ్యక్షుడు అంజనేయులు మాదిగ తదితరలు హాజరై క్షీరాభిషేకంలో పాల్గొన్నారు.

తిర్మలాపూర్ శ్రీఆంజనేయ స్వామి ఆలయానికి విరాళం

రాజాపూర్,మార్చి 22 ప్రభాతవార్త: రాజపూర్ మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన మాధవాచారి శ్రీ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణానికై గ్రామ పెద్దల, గుడి కమిటీ ఆధ్వర్యంలో శనివారం రూ. 50వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుశీల రమేష్ నాయక్,మాజీ సర్పంచ్‌లు మహేశ్వరి మైపాల్‌రెడ్డి, రామకృష్ణగౌడ్, గుడి చైర్మన్ పుల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి చుక్క మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు పోలేపల్లి యాదయ్య బిఆర్ఎస్ పార్టీ యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పి నర్సిములు, చంద్రయ్య, విష్ణురెడ్డి జి యాదగిరి, వెంకట్ రెడ్డి, నర్సింగరావు, కె.సత్యం, కృష్ణ,అనిల్ కుమార్, పి. చంద్రయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఆలయానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావాలి

- విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలి
- నాగర్‌కర్నూల్ డీఈవో ఏ. రమేష్ కుమార్
- విద్యార్థులకు పాఠాలు బోధించిన డీఈవో

పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న డీఈఓ

తెలకపల్లి, మార్చి 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని రాకోండ గ్రామంలో కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినీలకు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్‌కుమార్ కాసేపు పాఠాలు బోధించారు.శనివారం తెలకపల్లి మండలంలోని రాకోండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డిఇఒ రమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థినీలకు అందించే భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. 9వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు వర్క్ అండ్ ఎనర్జీ, ఆరో తరగతి విద్యార్థులకు హిస్టీరియల్ కన్స్ట్రక్షన్స్ అనే పాఠ్యాంశాలను బోధించారు. కొన్ని ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ, ప్రస్తుతం పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులు సిద్ధం కావాలన్నారు.సకాలంలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చొని ఉపాధ్యాయుల బోధనా పద్ధతులను డిఇఒ పరీక్షించారు. విద్యార్థులకు పూర్తి స్తాయిలో అర్థం అయ్యిందో లేదో తెలుసుకొని బోధన పద్ధతులను కొనసాగించాలని సూచించారు.అనంతరం పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. కేజీబీవీకి అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసి ఎంఈఒ ఆమోదంతో డీఈఒ కార్యాలయానికి పంపించాలని డిఇఒ సూచించారు. అనంతరం రాకొండ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల గణితం, ఆంగ్ల, తెలుగు సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలని ఆదేశించారు.మధ్యాహ్న భోజనాన్ని డీఈవో పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఆయన వెంట తెలకపల్లి ఎంఈఒ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాధాన్యత రంగాలను విస్మరించారు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు : సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు ఎండి జబ్బార్

వీపనగండ్ల, మార్చి 22 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క బడ్జెట్ ప్రాధాన్యత రంగాలను విస్మరించిందని సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్ అన్నారు. శనివారం వీపనగండ్ల మండల కమిటీ సమావేశం బొల్లారం గ్రామంలో జరిగింది. ఈ సమావేశం కృష్ణయ్య అధ్యక్షతన జరగగా దీనికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్‌ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చినవాగ్దానాల అమలు చేయడానికి బడ్జెట్‌లలో ఎలాంటి నిధులను కేటాయించలేదని అన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుబడ్జెట్‌లో అంకెలు కేటాయించారే తప్పా, కేటాయించిన అంకెలు ప్రజల అవసరాలకనుగుణంగా లేవన్నారు. బడ్జెట్‌లో ఆధాయ వ్యయాల మధ్య చాలా తేడాలున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. అత్యంత ప్రాధాన్యత రంగ్గాలైన విద్యా, వైద్యం, వ్యవసాయ, సంక్షేమ, సాగునీటి, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధిలకు కేటాయించిన బడ్జెట్ కేటాయింపులు తక్కువగా ఉన్నాయని, మీరు అధికారంలోకి రావడానికి చేసిన వాగ్దానాల అమలుకు కనీసం రెండంతల బడ్జెట్ పెంచితే తప్పా చాలదన్నారు. బడ్జెట్‌లో మిగిలిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, కొత్త అసరా పించన్లు, వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసాను ఎప్పటి నుండి అమలు చేస్తారో స్పష్టంగా పేర్కొలేదన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతులు పండిరచే పంటకుల కనీస మద్దతు ధరల చట్టం చేయడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలను అరికట్టడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పలేదన్నారు.రాష్ట్రం నుండి ఎన్నికైనా భాజపా ఎంపీలు, కేంద్ర మంత్రులు రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న బిల్లులను మంజూరు చేయడంలో,రాష్ట్రమునకు రావలిసిన నిధులను విడుదల చేయించడంలో ఎలాంటి కృషి చేయడం లేదన్నారు. సాగునీరు లేక వరి పంటలు ఎండిపోతున్నాయి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని వారు తెలిపారు. భూములు కోల్పోతున్నా నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ద్వారా పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.భాజపా, కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేవరకు ప్రజలను కలుపుకోని సమరశీల ఉద్యమాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మహబూబ్ బాషా, రవి ప్రసాద్, మండల నాయకులు బాలగౌడ్, వి కృష్ణయ్య, ఆశన్న, ఈశ్వర్, నిరంజన్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలి

- బాధ్యులపై చర్య తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

మక్తల్ టౌన్,మార్చి22 ప్రభాతవార్త: అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ఘాతానికి మృతి చెందిన మహేష్ కుటుంబానికి ఉద్యోగం అవకాశం కల్పించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్తు ఘాతానికిమృతి చెందిన మహేష్ మృతదేహాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న యువకుడు మృతి చెందడం వలన ఆ కుటుంబం రోడ్డు పైన పడింది అన్నారు. కుటుంబము మహేష్ పైననే ఆధార పడిందని అందుకు కోటి రూపాయల నష్టపరిహారం శాఖ పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు మహేష్ మృతికి ప్రధాన బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆయన ఆయన డిమాండ్ చేశారు. సిబ్బంది నిర్లక్ష్యం వలన మహేష్ మృతి చెంది 24 గంటలు గడిచిన పై అధికారులు ఇప్పటివరకు బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన అనుమానాలను వ్యక్తం చేశారు. విద్యుత్ సబ్స్టేషన్లు మద్యం షాపులుగా మారి కింది స్థాయి సిబ్బంది ఎప్పుడు చూసినా మద్యం మత్తులో ఉండడం వల్లనే ఈ సంఘటన జరిగిందని, లేదా ఎలాంటి సమస్యల ద్వారా అపాయం జరిగిందో సమగ్ర విచారణ దీనికి బాధ్యులైన వారిని శాఖ పరమైన చర్యలుతీసుకోకపోతే పార్టీ పరంగాఆందోళన కార్యక్రమలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాను వెంబడే ఉంటానని వారి తల్లిదండ్రులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించి శాంతింపజేశారు.మాజీ ఎమ్మెల్యేతో పాటు మాజీ మార్కెట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, ప్రధాన కార్యదర్శి చందాపురంఅశోక్ కుమార్‌గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

జెపిఎన్‌సిలో షాహిద్ దివస్
60 మంది యువకుల రక్తదానం

రక్తదాతలను అభినందిస్తున్న చైర్మన్ రవికుమార్

మహబూబ్‌నగర్, మార్చి22 ప్రభాతవార్త: జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో షాహిద్ దివాస్ ను (భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతి మార్చి 23) ఘనంగా జరుపుకొన్నారు. కళాశాల చైర్మన్ కెఎస్ రవికుమార్ భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ వర్ధంతిని ప్రతి సంవత్సరము కళాశాలలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తి నవతకు నాంది శ్రీ భగత్ సింగ్ అని యువత తలచుకొంటే ఏదైనా సాధించవచ్చని దీనికి భగత్ సింగ్ గొప్ప నిదర్శనము అని వివరించారు. అటువంటి మహనీయుని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా. పి కృష్ణమూర్తి, కళాశాల పరీక్షల నిర్వహణ అధికారి కోటాల సందీప్ కుమార్, రచయిత కోటాల సాయి తేజ కార్యక్రమ కో ఆర్డినేటర్ డా.బ్రిజేష్ చౌడ వివిధ శాఖల విభాగాదిపతులు విదిది విద్యార్థులు పాల్గొన్నారు ఇందులో 60 మంది విద్యార్థులు రక్త దానం చేశారు.

సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

భూత్పూర్,మార్చి 22, ప్రభాతవార్త: బీసీ బిల్లు అసెంబ్లీలో ఆమోదింపచేసిన సందర్భంగా శనివారం భూత్పూర్ మున్సిపల్ పరిధి లోని అమిస్తాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జిమధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)ల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.సీఎం రేవంత్‌రెడ్డి బీసీ బాంధవుడని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఆగిరి రవితో పాటు నాయకులు కెండ్యాల నరేం దర్,కోరె పవన్ ,శివరాములు,ఆగిరి తిరుపతయ్య,కెండ్యాల వెంకటేష్ ,కెండ్యాల మచ్చెందర్,గడ్డంబలరామ్,రాజగోపాల్‌రెడ్డి,దుప్పల్లి రవితేజ ,మల్లేష్,గుంతదిలీప్,లడ్డునాయక్, నర్సింహులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులు తగ్గించి పశువుల ఎరువులు వాడాలి

అవగాహన సదస్సులో రైతులు

మూసాపేట్, మార్చి22 ప్రభాతవార్త: మండలంలోని జానంపేట గ్రామంలో శనివారం శ్రీనివాస ఫర్టిలైజర్ భూత్పూర్ ఆధ్వర్యంలో పశు వైద్యశాలలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువుల పెంపకం వాటి ప్రయోజనాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోపరేటర్ శశిధర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం పశువుల ఎరువుతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడి వస్తుంది రైతుకు లావాదాయకంగా ఉంటుందని అన్నారు వ్యవసాయం వృద్ధి చెందాలన్నా మనుషులు ఆరోగ్యంగా ఉండాలన్న పశువుల పెంపకం చాలా ముఖ్యమని అన్నారు. రసాయనిక ఎరువులు తగ్గించి పశువుల ఎరువులు ఉపయోగించి వ్యవసాయం చేయడం వల్ల భూసారం పెంచవచ్చు అన్నారు. వ్యవసాయంలో అధిక లాభాలు పొందవచ్చు, అదేవిధంగా నానో యూరియా నానో డిఏపి మందుల వినియోగం గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి మధుసూదన్, గ్రామ ఏఈఒ సురేష్, ఐఎఫ్ఎఫ్‌సిఒ ఫర్టిలైజర్ మహబూబ్‌నగర్‌జిల్లా అధికారి శివరాజు,మాజీ సర్పంచ్ శివరాములు,తాళం ఆంజనేయులు,బొంబాయిరాజు, జె.నాగరాజు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

టిఆర్ఎస్ యువ నాయకుల ముందస్తు అరెస్టు

నవాబుపేట, మార్చి 22 ప్రభాతవార్త: బిఆర్ఎస్ నవాబుపేట మండల విద్యార్థి విభాగం నాయకులను శనివారం నవాబుపేట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని నియమించకుండా రాష్ట్రంలో విద్యావ్యవస్థను కుంటుపడేట్టు చేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం బిఆర్ఎస్‌వి రాష్ట్ర శాఖ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనడానికిసిద్ధమవుతున్న బిఆర్ఎస్‌వి నాయకులు పైజుల్లషరీఫ్, మహేష్, ఇర్ఫాన్‌లను ఇళ్ల వద్దకు తెల్లవారుజామునే పోలీసులు చేరుకుని ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం కాకుండా పోరాడుతున్న తమను ముందస్తు అరెస్టులతో రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం తగదని బిఆర్ఎస్‌వి నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

◆ కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్

కృష్ణ, మార్చి 22 ప్రభాతవార్త: ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుందని, అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని కృష్ణ ఎస్సై నవీద్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని కావున యువత అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్ఐ కోరారు.ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని అంతేకాక బెట్టింగ్ నిర్వహించే వారిపై కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. యువకులుక్రికెట్ బెట్టింగ్ ఆడే వారి సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. యువత క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని జీవితాలు నాశనం చేసుకోవద్దని కోరారు. చాలామంది యువకులు సులువుగా డబ్బులు సంపాదించాలని బెట్టింగ్ పాల్పడి ఆర్థికంగాఅప్పులపాలై ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పుకోలేక ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉంటుంది అలాంటి వాటికి యువత దూరంగాఉండాలని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ పాల్పడం కూడా అత్యంత ప్రమాదకరం అని వినోదం కొరకు ఆడే ఆటను వినోదంగానే చూడాలని, అంతే కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

ఘనంగా బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదిన వేడుకలు

గద్వాల, మార్చి 22 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా యువ నాయకులు ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో తిరుమల, తిరుపతి దేవస్థానం ట్రస్ట్ నందు మాజీ కౌన్సిలర్ మురళి ఆధ్వర్యంలో బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయి సాకేత్ రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించి, పేద ప్రజలకు, రోగులకు వడ్డించారు. మాజీ కౌన్సిలర్‌లు మురళి, శ్రీనివాసులు, మురళి, బాబర్,నాగిరెడ్డి, తుమ్మల నర్సింహులు, నరహరి శ్రీనివాసులు, నరహరి గౌడ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు శేఖర్ రెడ్డి, పాండు, అజయ్, ప్రదీప్ సాగర్, వెంకటేష్ ప్రసాద్, మోహన్ రెడ్డి, రహమాన్, మన్సూర్, ముబీన్, షుకూర్, రిజ్వాన్,పాషాలు నాయకులు బండ్ల సాయి సాకేత్ రెడ్డి కి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ హన్మంత్, వైస్ చైర్మన్ శ్రీక

పది పరీక్ష రెండో రోజు ప్రశాంతం

మహబూబ్‌నగర్ : పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

తెలకపల్లి : పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిఈఓ

పరీక్ష సెంటర్ వద్ద విద్యార్థులు

పరీక్ష కేంద్రం వెలుపల విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్న దృశ్యం

పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయాలి

◆ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో మార్చి 22 ప్రభాతవార్త: పదో తరగతి పరీక్షలలో భాగంగా శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హై స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, షాసాబ్ గుట్ట, మెట్టుగడ్డలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయితనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, శనివారం పరీక్షకు హాజరైన విద్యార్థులవివరాలు అన్నింటిని చీఫ్ సూపరింటిండెంట్‌ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతనుపకడ్బందీగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితులలో ఇతరులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించవద్దని, పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని చెప్పారు. పరీక్షకేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని, పోలీస్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పరీక్ష లుసవ్యంగాజరిగేలా చర్యలుతీసుకోవాలని ఆదేశించారు. డిఇఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రానికి 8:40కి వచ్చిన ఇన్విజిలేటర్లను డిఇఓ హెచ్చరించారు. పదో తరగతి పరీక్షల విధుల్లోఅలసత్వం ప్రదర్శిస్తే పరీక్షలనిబంధన ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు. పరీక్షల నిర్వాహణలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఏఒక్కరూ కూడా పరీక్ష కేంద్రాల్లోకి ఫోన్ లు తీసుకుని రాకుండా పోలిసు సిబ్బంది ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేయాల న్నారు. విద్యార్థులు పరీక్షలుఅత్యంతప్రశాంత వాతావరణంలోరాసేలా చూడాలని డిఇఓ ఆదేశించారు.

కల్వకుర్తి, మార్చి 22 ప్రభాతవార్త: జిల్లాలో పదో తరగతి పరీక్షలు అత్యంత పారదర్శకంగా సజావుగా కొనసాగుతున్నాయని, 2వ రోజు శనివారం ద్వితీయ భాషా పరీక్షకు 99.77 శాతం హాజరు నమోదైనట్లు డీఈఓ తెలి పారు. పరీక్షల నిర్వ హణలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి ఉదయం 8 గంటలకు సీయస్, డివోలతో వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల విధి నిర్వహణలో పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్న పత్రాల తరలింపు ప్రక్రియ అత్యంత కీలకమని, ఏ రోజు పరీక్ష ఆరోజు నిర్వహించే ప్రశ్నపత్రాలనే తరలించాలని, ప్రశ్నపత్రాల తరలింపు చేసే సందర్భంలో డబ్బాలపై కోడ్ నెంబర్‌లను ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని మాత్రమే తరలింపు ప్రక్రియను నిర్వహించాలని డీఈఓ సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలకు గురి చేయకుండాసబ్జెక్టుల వారిగా పరీక్షల నిర్వహణ చేపటాలని డీఈఓ సూచించారు. పరీక్ష కేంద్రాల్లోకీ సేల్ ఫోన్ తీసుకొని రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అన్ని ఏర్పాట్లుచేయాలని సూచించారు. నేటి పరీక్షలను అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించేలా జిల్లా వ్యాప్తంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 33 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి పరీక్షలను ప్రశాంతంగానిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి చూసి రాతల కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్, చంద్రుడు నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ సెక్షన్ క్లర్క్ సాయి, శివకుమార్ పాల్గొన్నారు.

ఇటిక్యాల, మార్చి 22 ప్రభాతవార్త: ఉమ్మడి ఇటిక్యాల మండలంలోని 4పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో శనివారం రెండో రోజు పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగాకొనసాగినట్లుమండల విద్యాశాఖ అధికారులు అమీర్ పాష వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటిక్యాల మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రంలో 191 మంది విద్యార్థులకు గాను అందరు హాజరయ్యారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రాలు కొండేరులో 146 మంది, ఎర్రవల్లిలో 136 మందివిద్యార్థులు ఉండగా అందరూ హాజరయ్యారు. కానీ కోదం డపురం పరీక్ష కేంద్రంలో 127 మంది విద్యార్థులకు గాను 126 మంది హాజరు కాగా ఒక్కరు మాత్రమే గైర్హాజరు అయినట్లు ఎంఈఓ అమీర్‌పాష తెలిపారు. నాలుగు పరీక్ష కేంద్రాలలో 409 మంది విద్యార్థులకు గాను రెండవ రోజు408 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకులకు హాజరయ్యారు.

మక్తల్, మార్చి22 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు గాను పట్టణంలో ఏర్పాటు చేసిన మొత్తం ఆరు పరీక్ష కేంద్రాల్లో 1373 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం రెండవ రోజు నిర్వహించిన హిందీ పరీక్షకు 1371 మంది విద్యార్థులు హాజరు కాగా, ఇద్దరు విద్యార్థులుపరీక్షకు గైర్హాజరైనట్లు మండల విద్యాధికారి అనిల్ గౌడ్ తెలిపారు. పరీక్ష నిర్వహణ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తును నిర్వహిస్తున్నారు. పరీక్ష జరుగుతున్న సమయంలో పట్టణంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేస్తున్నట్లు ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు.

ఉప్పునుంతల, మార్చి22 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని హైస్కూల్లో నిర్వహిస్తున్న పదో తరగతి (ఎస్ఎస్ సి)బోర్డు పరీక్షలరెండో రోజైన శనివారం పరీక్షలు శాంతియుతంగా ప్రశాంతంగా ముగిశాయి. విద్యార్థులు ఉదయాన్నే పరీక్షా కేంద్రాలకు చేరుకుని సమయ పాలనతో పరీక్ష రాశారు. అధికారులు కఠిన నిబంధనలను అమలు చేస్తూ పరీక్షలు పారదర్శకంగా నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతను పెంచి, విద్యార్థులకుఅవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. ఎక్కడా అపశృతి చోటు చేసుకోకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు వెల్లడించారు. విద్యార్థులు ప్రశ్నాపత్రం సులభంగా ఉందని, తాము ఆశించిన విధంగా రాయగలిగామని విద్యార్థులు వివరించారు. రేపు సోమవారంమూడో రోజు పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షల అనంతరంసమగ్ర నివేదికను పరీక్షలవిభాగం విడుదల చేయనుంది. రెండో రోజు శనివారం 100 శాతం విద్యార్థులు పరీక్ష హాజరైనట్టు చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మారావు తెలిపారు. పరీక్ష కేంద్రం వద్దవిద్యార్థులకు ఆటంకం కలగకుండా ఎస్సై వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు పికెటింగ్ నిర్వహించారు.

ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే లోపలికి పంపాలి

◆ నాగర్‌కర్నూల్ డిఇఓ రమేష్ కుమార్

తెలకపల్లి, మార్చి22 ప్రభాతవార్త: ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోనిసాంఘిక సంక్షేమగురుకుల పాంశాల, కెకె రెడ్డి పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని డిఇఓ రమేష్ కుమార్ సందర్శించారు. పరీక్షా కేంద్రాల్లోని వసతులను, సీసీ కెమెరాలు సమక్షంలో ప్రశ్నపత్రాల ఓపెన్ చేసే ప్రక్రియను డిఇఓ పరిశీలించారు. ఏ రోజు ఏపరీక్ష నిర్వహిస్తారో ఆ పరీక్ష పేపర్లను మాత్రమే ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని పోలీస్ స్టేషన్ నుంచి తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోపలికి వెళ్ళి విద్యార్థులను తనిఖీ చేస్తున్న ప్రక్రియను పరిశీలించి పలు సూచనలను అందజేశారు. పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు విధిగా ఉదయం 8 గంటలకే చేరుకోవాలని లాంగ్వే జ్ హిందీ పరీక్ష 60 కేంద్రాల్లో సాఫీగా జరిగిందని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు. నేటి హిందీ పరీక్షకు 10,551 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 10,527 మంది విద్యార్థులు హాజరయ్యా రని, 24 మంది విద్యార్థులు నేటి హిందీ పరీక్షకు గైర్హాజరయ్యారని ఆయన తెలి పారు. జిల్లా వ్యాప్తంగా 99.77 హాజరు శాతం నమోదైనట్లు డీఈఓ తెలి పారు. పరీక్షల నిర్వ హణలో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి ఉదయం 8 గంటలకు సీయస్, డివోలతో వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల విధి నిర్వహణలో పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్న పత్రాల తరలింపు ప్రక్రియ అత్యంత కీలకమని, ఏ రోజు పరీక్ష ఆరోజు నిర్వహించే ప్రశ్నపత్రాలనే తరలించాలని, ప్రశ్నపత్రాల తరలింపు చేసే సందర్భంలో డబ్బాలపై కోడ్ నెంబర్‌లను ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని

అధికారులతో కలెక్టర్ సమీక్ష

◆ నారాయణపేట జిల్లాలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నారాయణపేట టౌన్, మార్చి 22 ప్రభాతవార్త : కడ కింద మంజూరైన నిధులతో నారాయణపేట జిల్లాలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లాలోని మద్దూరు, గుండుమల్, కొత్త పల్లి, కోస్గి మండలాల అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో వేర్వేరుగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నారాయణ పేట జిల్లాలోని కోస్గి, మద్దూర్ మండలాలలో ఇంకా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో మద్దూరు నుంచి లింగాల్ చేడ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ, నారాయణ పేట నుంచి మద్దూర్ వరకు రోడ్డు విస్తరణ, కోటకొండ నుంచి మద్దూరు వరకు, రావుల్‌పల్లి నుంచి మద్దూరు వరకు బీటీ రోడ్ల నిర్మాణాలు ఏఏ దశలో ఉన్నాయని ఆర్‌అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే గుండుమల్, కొత్త పల్లి మండల కాంప్లెక్స్ పనులు ప్రారంభమయ్యాయా లేదా అని సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు. ఆయా మండలాలలో విద్యుత్ శాఖ పరంగా ఏర్పాటు చేయాల్సిన సబ్ స్టేషన్లు, రోడ్డు విస్తరణ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా విద్యుస్ స్తంభాల ఏర్పాట్ల గురించి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. మద్దూరు, గుండుమాల్, కొత్త పల్లి, కోస్గి మండలాల పరిధిలో మిగిలిన అర్హులను గుర్తించి వారికి గృహజ్యోతిని అమలు చేయాలని ఆమె ఆదేశించారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రధాన రహదారి విస్తరణ. అంతర్గత రహదారుల నిర్మాణాలగురించి అడిగారు. పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మద్దూరు, కోస్గి మండలాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్ల విస్తరణ పనుల విషయంలో పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయత్ రాజ్‌శాఖ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్‌బి ఎస్ఈ వసంత్ నాయక్, ఈఈ శ్రీధర్ రెడ్డి, డిఈ రాములు, విద్యుత్ శాఖ డి.ఈ. నరసింహారెడ్డి, పీఆర్, ఆర్‌అండ్‌బి ఏఈలు, టీజీ ఎంఐడిసి అధికారి పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వనపర్తి క్రైమ్, మార్చి22 ప్రభాత వార్త: రైతులు వ్యవసాయ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య అన్నారు. శని వారం పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సమస్త కార్యదర్శి వి. రజని సూచనల మేరకు రైతులకు రైతు చట్టాలు రైతు సంక్షేమ పథ కాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ఉత్తరయ్య ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువఅమ్మిన నకిలీ ఉత్పత్తులను అందించిన వినియోగదారుల కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని లేనిపక్షంలో చెడు వ్యసనాలకు అలవాటు పడటమే కాకుండా వారి బంగారు భవిష్యత్తునుబుగ్గి పాలు చేసుకునే ప్రమాదం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న శ్రీదేవి మాట్లాడుతూఉచిత న్యాయ సేవల కొరకు జిల్లా కోర్టు పరిధిలో ఉన్నజిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలియజేశారు. ఎం.రఘు మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాలు పొందడం కోసం15100 టోల్ ఫ్రీనెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు ఫీల్డ్ అసిస్టెంట్ భీమయ్య రైతులు పనికి ఆహార పథకం కూలీలు పాల్గొన్నారు.

సైబర్ వారియర్స్ సైబర్ బాధితులకు అండగా ఉండాలి

◆ సైబర్ క్రైమ్ ఇంఛార్జ్ సిఐ గోపాల్

నారాయణపేట టౌన్, మార్చి22 ప్రభాతవార్త: సైబర్ వారియర్స్ సైబర్ బాధితులకు అండగా ఉండాలని సైబర్ క్రైమ్ ఇన్చార్జ్ సిఐ గోపాల్ అన్నారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ నేరం జరిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి సమాచారం అందించండి. సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్స్‌కి శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సైబర్ క్రైమ్ ఇన్చార్జ్ సిఐ గోపాల్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న సైబర్ నేరాలు, ప్రజలు మోసపోతున్నా తీరు, నమోదైన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంటు, పోగొట్టుకున్నా అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకుంటున్న చర్యలపై వారిని అడిగే తెలుసుకొని సిఐ వారికి పలు సూచనలు చేయడం జరిగింది. ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వీలైనంత త్వరగా 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కుసమాచారం ఇవ్వాలని సిఐతెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ఎస్సైశ్రావణ్ కుమార్, ఐటీకోర్ రమేష్, పోలీస్స్టేషన్లోని సైబర్ వారియర్స్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం

పానుగల్, మార్చి 22 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ ప్రాథమిక స్థాయి నుండి పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఎంఈఓ బి శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ భవనంలో గెంటిల రాంబాబును పూల మాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంపై యాంత్రికరణ ప్రభావము అనే అంశంపై పరిశోధన చేసి ఇటీవలే ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ అవార్డు పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ తరపున ఘనంగా సన్మానంచడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలానికి చెందిన శశి కుమార్ రాజు, స్వప్న లు ఇటీవలి కాలంలో ఉపాధ్యాయులుగా ఎంపికై, వివిధ మండలాల్లో పనిచేస్తూన్నారని తెలిపారు. రాంబాబు తో పాటు వారిని కూడా సన్మానించారు. విద్యార్థి దశలో ఒక లక్ష్యంతో చదువుకున్న వాళ్ళు జీవితంలో ఉన్నతంగా రాణిస్తారు అని చెప్పడానికి వీరందరూఒక చక్కటిఉదాహరణ అని సూచించారు. మండలంలోని విద్యార్థులు కూడా జీవితం పట్ల ఒక స్పష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉండి అందుకు అనుగుణంగా చదవాలని ఎదగాలని కోరారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న వీరికి సన్మానం చేయడం అనేది మండలంలోనివిద్యార్థులందరికీ ఒక ప్రేరణగా నిలుస్తుందని, ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు పాటు వారి కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులు వెంకటేష్ యాదవ్, ప్రేమ్ కుమార్, ఎంఆర్సి సిబ్బంది మూర్తి, శేఖర్, భార్గవి, రమాదేవి, గోవింద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

◆ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కవితాదేవి

గద్వాల, మార్చి 22 ప్రభాతవార్త: విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి అన్నారు. పాతపాలేం జిల్లా పరిషత్‌ఉన్నతపాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శనివారం గ్రామ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, వార్షిక పరీక్షలలో ప్రైవేటుకు దీటుగా ఫలితాలు రాబట్టాలన్నారు. విద్యార్థులకు పదోతరగతి అనేది ఎంతో కీలకమైనదన్నారు. ఎక్కడికి వెళ్లినా మొదట ఎస్ఎస్సి మెమోనే చూస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా వినడం, చదవడం రాయడం, చేస్తారో వారే మంచి మార్కులు సాధిస్తాంన్నారు. క్రమశిక్షణతో బాగా చదివుకున్న వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు బాల్య కార్మికులచట్టాలు, బాల్య వివాహాలు, చైల్డ్ అబ్యూస్ వంటి చట్టాల గురించి వివరించారు. చట్టాల గురించికచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ వెంకటేశ్వర్‌గౌడ్, ఉపాధ్యాయులు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెబ్బేరు సమీపంలో జాతీయ రహదారిలో బోల్తా పడిన కారు

ఒకరికి తీవ్ర గాయాలు, ముగ్గురికి స్వల్ప గాయాలు

పెబ్బేరు, మార్చి22 ప్రభాతవార్త: పెబ్బేరు మండలంలో జాతీయ రహదారి లో శనివారం ఉదయం కారు అదుపు తప్పి బోల్తా పడటంతో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. హైదరాబాద్ లో పోలీస్ సీఐగా పనిచేస్తున్న మురళీ కృష్ణ కుటుంబం కర్ణాటక రాష్ట్రంలోఉన్న హంపిలో శుభకార్యంకు వెళుతున్న సందర్భంలో ప్రమాదం సంభవించింది. రహదారిపై కొబ్బరి బోండా ఉండటం గమనించిన డ్రైవర్ తప్పించటానికి ప్రయత్నంలో కారు అదుపు తప్పిబోల్తా పడింది. అందులోప్రయాణిస్తున్న సీఐ భార్య భారతి, ఆమె కుమారుడు హరి చైతన్య,లతో పాటు చైతన్య మిత్రులు చైతన్య క్రిష్ణ, రిషిలకు గాయాలయ్యాయి. జాతీయ రహదారి అంబులెన్స్‌లో వనపర్తి ఆసుపత్రికి తరలించారు. రిషికి తీవ్ర గాయాలు కావడంతో స్తానిక 108 అంబులెన్స్ లో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పెబ్బేర్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలియజేశారు.

కారు అదుపు తప్పి బోల్తాపడటంతో తీవ్రగాయాలు

భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ గొప్పదనం

■ జడ్చర్ల సీఐ కమలేశ్

జడ్చర్ల,మార్చి22 ప్రభాతవార్త: భిన్నత్వంలో ఏకత్వం అనే భావన కల్గియుండటమే మన దేశ గొప్పదనమని జడ్చర్ల సీఐ కమలేశ్ పేర్కొన్నారు. శనివారం నాడు జడ్చర్ల మండలం ఉదండాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన "ఏక్ భారత్‌శ్రేష్ఠ భారత్" అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పొరులందరూ మన దేశంలోని వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాల గురించిన అవగాహన, పరిచయం కల్గివుండాలని అన్నారు. ప్రధానంగా విద్యార్థులు కనీసం మన రాష్ట్ర సరిహద్దు రాష్ట్రాల గురించి తెలుసుకోవాలని అన్నారు. ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్‌లో భాగంగా విద్యార్థులకు మహా రాష్ట్రవంటకాలను రుచి చూపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలోఏఏపీసీ అధ్యక్షురాలు పుష్ప, ఉపాధ్యాయులు సురేంద్రనాథ్, పాండు నాయక్, రాందాస్, రామేశ్వరి, రమాదేవి, హిమబిందు, ప్రియదర్శిని, అర్చన, రాధిక పాల్గొన్నారు.

పబ్బతి ఆంజనేయస్వామిని దర్శించుకున్న జడ్జీలు

ఊర్కొండ, మార్చి 22 ప్రభాతవార్త: ఊర్కొండపేటలో వెలసిన శ్రీ పబ్బతి ఆంజనేయస్వామిని శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా జడ్జి డి.రాజేష్‌బాబు, మహబూబ్‌నగర్ జడ్జి, కల్వకుర్తి జడ్జి శ్రీదేవి, కావ్యలుమరియు ఊర్కొండ ఎస్ఐ కృష్ణదేవలు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. వారికి దేవాలయ కమిటీ చైర్మన్, పాలక మండలి సభ్యులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దేవాలయం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయకమిటీ చైర్మన్ నారెడ్డి సత్య నారాయణరెడ్డి పాలకమండలి సభ్యులు జడ్జీలకు శాలువాలతో సన్మానించారు. ధ్వజస్తంభం దాతకు సన్మానించిన పాలక మండలి సభ్యులు ఊర్కొండపేట ఆంజనేయ స్వామి ఆలయానికి ధ్వజస్తంభాన్ని బహుకరించిన కె.హర్షవర్ధన్ రెడ్డికి దేవాలయ పాలక మండలి సభ్యులు సన్మానించారు. అనంతరం ధ్వజస్తంభ ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు అర్చకులు, అర్చకులు దత్తాత్రేయ శర్మ, శ్రీను శర్మ పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గ నిరుద్యోగుల పాలిట వరం సుంకిరెడ్డి జాబ్ మేళా

కల్వకుర్తి, మార్చి 22 ప్రభాతవార్త: ఈనెల 25 న పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్నటువంటి జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతుఅనిల్‌గౌడ్ తెలిపారు. కల్వకుర్తి మండలంలోని యంగంపల్లి, జిల్లెల్ల, మార్చాల, కురుమిద్ద, జీడిపల్లి తండా, జీడిపల్లి,వెంకటాపూర్, వెంకటాపూర్ తండా,ఎల్లికట్ట తండా, ఎల్లికట్ట, తోటపల్లి, బెక్కెర గ్రామాలలో సుంకిరెడ్డి జాబ్

2కే రన్‌లో ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు

ఇటిక్యాల, మార్చి22 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు శనివారం 2కే రన్ నిర్వహించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ కార్యక్రమం కూడా పాఠశాల వద్ద పెద్ద ఎత్తున విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యోగ చేయడం వల్ల ఒత్తిడి నుండి దూరం కావచ్చని మానసిక ప్రశాంతత కలుగుతుందని అలాగే యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని శరీరానికి యోగ ఎంతో అవసరమని అలాగే ఇతర క్రీడలు చాలా అవసరమని ఫిటినెస్‌గా ఉంటే మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వ్యాయామాలు జుంబ నృత్యాలు విద్యార్థులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక, ప్రిన్సిపాల్ నందిని కేని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణించాలి

మాట్లాడుతున్న మోటివేషన్ స్పీకర్ మేడికొండ ఈశ్వర్

ఇటిక్యాల, మార్చి 22 ప్రభాతవార్త: విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయిలో రాణిస్తూ తల్లిదండ్రులకు గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మోటివేషన్ స్పీకర్ మేడికొండ ఈశ్వర్ విద్యార్థులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం ప్రిన్సిపల్ ఏపూరి సురేష్ ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ కార్యక్రమానికి మోటివేషన్ స్పీకర్ మేడికొండ ఈశ్వర్ డిసిఓ రామాంజనేయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిఓ రామాంజనేయుడు మాట్లాడుతూ విద్యార్థుల లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్ సురేష్ మాట్లాడుతూ పేద పిల్లల చదువు విషయంలో అనేక ఆటుపోట్లు ఎదురైనా ముందుకు వెళుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ మమత, ఉపాధ్యాయులు, గురుకుల పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

శ్రీరంగాపూర్, మార్చి 22 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్ మండలంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం వారు వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆటపాటలతో అందరికీ అవగాహన కల్పించారు. ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల ఉదయాన్నే, సాయంత్రం సమయంలో తమ పనులను చూసుకోవాలని వడదెబ్బన బారిన పడినట్లయితే తడి బట్ట తీసుకొని ఒళ్లంతా తుడుచుకోవాలని అదేవిధంగా ఉప్పునీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు నీళ్లలో కలుపుకొని త్రాగాలని ఎండుకంటే ఎండలు తీవ్రం కావడం వల్ల శరీరంలో నీరు తగ్గిపోతుంది. అలా నీరు తగ్గిపోకుండా ఉండాలంటే మనం తప్పకుండా తినడం కంటే నీరు ఎక్కువగా తాగడం కొబ్బరి నీళ్ళు, చల్లని నీళ్లు, తైదంబలి తాగడం వంటివి చేయాలి. అదేవిధంగా పసిపిల్లలను, ముసలి వాళ్లను బయటికి పంపవద్దని వాళ్లు చెట్ల కింద చల్లటి వాతావరణం ఉండే విధంగా అందరూ చర్యలు తీసుకోవాలని అదేవిధంగా పిల్లలు ఈతకు వెళ్లేటప్పుడు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని పెద్దవాళ్ల సమక్షంలో ఈతకు వెళ్లి ఇంటికి క్షేమంగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఆరోగ్యంగాఉండాలంటే మంచి తిండి తినాలని ప్రతి ఒక్కరు శుభ్రతను పాటించాలని ఇంటి చుట్టూ ప్రక్కల శుభ్రంగా ఉంచుకోవాలనిఈ విధంగా చేయడం వల్లఎలాంటి రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉంటామని ప్రాణాంతక రోగాలు రాకుండా మనం విముక్తిని పొందవచ్చని చెప్పడం జరిగింది. అదేవిధంగా జాతీయ కుష్టు నిర్మూలనకార్యక్రమం,మహిళల్లో రక్తహీనత నివారణ, టి.బి నివారణ, నీటి సంరక్షణ, పొదుపు, బాల్యవివాహాల నిర్మూలన, హెల్మెట్ ధరించడం, మొదలైన అంశాల పైన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం వారు ఆటపాటలతో ప్రజలను చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రదర్శించిన కళాబృందం వారు ఎస్ నరసింహ (టీం లీడర్), ఎస్. శ్రీనివాసులు, డి.కృష్ణయ్య,పి. రాధ,బోనాసిరాజు, జి లింగమయ్య, ఎస్. సువర్ణ ఉన్నారు.

రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

◆ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి. ఉత్తర

సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి. ఉత్తర

వనపర్తి క్రైమ్, మార్చి22 ప్రభాతవార్త: రైతులు వ్యవసాయ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య అన్నారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సమస్త కార్యదర్శి వి. రజని సూచనల మేరకు రైతులకు రైతు చట్టాలు రైతు సంక్షేమ పథ కాలపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో ఉత్తరయ్య ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్మిన నకిలీ ఉత్పత్తులను అందించిన వినియోగదారుల కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని లేనిపక్షంలో చెడు వ్యసనాలకు అలవాటు పడటమే కాకుండా వారి బంగారు భవిష్యత్తునుబుగ్గి పాలు చేసుకునే ప్రమాదం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీదేవి మాట్లాడుతూఉచిత న్యాయ సేవల కొరకు జిల్లా కోర్టు పరిధిలో ఉన్నజిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలియజేశారు. ఎం.రఘు మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాలు పొందడం కోసం15100 టోల్ ఫ్రీనెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భీమయ్య రైతులు పనికి ఆహార పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరాల ద్వారా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు

ఉత్తరాల ద్వారా కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు

పెబ్బేరు, మార్చి 22 ప్రభాతవార్త: పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ చిల్డ్రన్ వింగ్ అయినటువంటి జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి రిషికేష్ రెడ్డి ఆదేశానుసారం, జవహర్ బాల్ మంచ్ వనపర్తి జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ సూగూర్ శివ యాదవ్ ఆధ్వర్యంలో పెబ్బేరు యూత్ కాంగ్రెస్ నాయకుల సౌజన్యంతో పెబ్బేరు మండల కేంద్రంలో గల మహాత్మా జ్యోతిభాపులే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థుల చేత కృతజ్ఞత తెల్పుతూ సీఎం కి ఉత్తరాలు రాసి పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూగూర్ శివయాదవ్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ శివకుమార్, వనపర్తి అసెంబ్లీ అధ్యక్షుడు సాయిరెడ్డి, పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్, జిల్లా సోషల్ మీడియా నాయకుడు గుడిసె రమేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్ నాయుడు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఇఫ్తార్ విందుకు హాజరైన పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి

ఇఫ్తార్ విందులో పాల్గొన్న పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్

అమరచింత, మార్చి22 ప్రభాతవార్త: అమరచింత మున్సిపల్ కేంద్రంలోని జామియా మసీదులో శనివారం డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్ ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశంనాగరాజుగౌడ్ హాజరై జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు గత 40 రోజులుగా భక్తి శ్రద్దలతో ఉపవాసం దీక్షలు చేయడం అల్లా కల్పించిన వరమని ఆయన అన్నారు. రంజాన్ పండుగను ముస్లిమ్ సోదరులు శాంతి యుతంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు మహంకాళి విష్ణు, తిరుమలేష్, ఏకే వెంకటేశ్వర్ రెడ్డి, పోసిరి విష్ణు, రాకేష్ గౌడ్, హనుమంతు నాయక్, హరీష్ నాయక్, లక్ష్మి కాంతారెడ్డి,బీసీరెడ్డి, వీరితో పాటుజామియా మసీద్ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా..

◆ పెద్దమందడిలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి

◆ ప్రజలను ఇబ్బంది పెడితే అంబులెన్సు కన్నా వేగంగా వస్తాం

◆ బీసీ పాలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

మార్నింగ్ వాక్ లో రాచాల వెంట పెద్దమందడి మండల ప్రజలు

వనపర్తి క్రైమ్, మార్చి 22 ప్రభాతవార్త: పేద ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే... అంబులెన్సు కన్నా వేగంగా వస్తామని ఎంతటి వారినైనా వదిలిపెట్టకుండా ఎంత వరకు వెళ్ళడానికైనా సిద్ధమని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ స్పష్టం చేశారు. రాచాల మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఆయన నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి మండల కేంద్రంలోని ప్రజల నుండి అన్యూహ స్పందన లభించింది. ముందుగా మండల కేంద్రం లోని శ్రీ రామాంజనేయ స్వామి ఆలయంలో స్థానిక ప్రజలు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మండల కేంద్రంలోని అన్ని వీధుల గుండా పర్యటిస్తూ సమస్యలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోనిబస్టాండ్ వద్ద ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యేను అందించిన ఘనత పెద్ద మందడి మండలానికి దక్కిందన్నారు. ఇటు జిల్లా కేంద్రానికి అటు జాతీయ రహదారికి సమీపంలో మండల కేంద్రం ఉన్నప్పటికి అభివృద్ధి చెందడంలో మాత్రం వెనుకంజలో పడిపోయిందన్నారు. పేరుకే పాత మండలం అయినా గత ప్రభుత్వంలో నాయకులు కేవలం ఓట్ల కోసం వాడుకున్నారు తప్ప అభివృద్ధి చేయాలని ఆలోచించిన పాపాన పోలేదని, చివరికి బస్సు సౌకర్యం కూడా లేకపోవడం చూస్తుంటే అర్థం చేసుకోవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుందని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పెద్దమందడి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించి, బస్సులను రెగ్యులరుగా నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సాగునీరులేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు రాచాల దృష్టికి తీసుకురాగా రైతాంగానికి సాగునీరు అందించాలని ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నాడని, ఆ దిశగా ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నారని ఆయన రైతులకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, బీసీ యువకుడిని పోలీసులు కొడితే ఢిల్లీ వరకు వెళ్లి పోరాటం చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం విద్య, ఉపాధి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలోబిసి బిల్లుపెట్టి ఆమోదింపజేయడం అభినందనీయమన్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లును పార్లమెంటులో పెట్టి ఆమోదించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో వద్దకు వెళ్లి డిపో మేనేజరును కలిసి పెద్దమందడికిబస్సులు లేక ప్రయాణికులు ఎదుర్కొంటున్న అవస్థలపై మాట్లాడారు. స్పందించిన డిఎం పెద్దమందడి మండల కేంద్రానికి రేపటినుండి బస్సు సౌకర్యం కల్పిస్తామని, అదేవిదంగా ఆర్టీసీ బస్టాండులలో సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి సాగర్, బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, నాయకులు వివి గౌడ్, గిరిజా సురేందర్, బత్తుల జితేందర్, అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, దేవర శివ, రాఘవేందర్ గౌడ్, నాగరాజు యాదవ్,తిరుపతయ్య గౌడ్, పాండురంగ, నరసింహ, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడికి బస్సు సౌకర్యం కల్పించాలని డియంతో మాట్లాడుతున్న రాచాల

ఐటీ టవర్ నిర్మాణం కోసం స్థలాన్ని సర్వే చేసి నివేదిక సమర్పించాలి

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఐటీ టవర్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి టౌన్, మార్చి 22 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి సర్వే చేసి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్‌తో కలిసిసందర్శించారు. సంబంధిత స్థలం ఐటీ టవర్ నిర్మాణానికి అన్ని విధాలుగా అనువైనదేనా కాదా అనే విషయంపై పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి మరోసారి సర్వే చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, సర్వే అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

బీఆర్ఎస్ విద్యార్థి నాయకుల అరెస్టు

ఉప్పునుంతల, మార్చి 22 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ మండల బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్న విద్యార్థి నాయకులను శనివారం పోలీసులు అరెస్టు చేసి ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రభుత్వాన్ని కొనసాగించడం కాంగ్రెస్ సర్కార్‌కి సాధ్యంకాదని వ్యాఖ్యానించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిసారి అక్రమ అరెస్టులతో నొక్కి వేయాలని చూస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాలం రాస్తున్నారని ఆరోపించారు. సిఎం ఇచ్చిన ఎన్నికల హామీలపై మండిపడ్డ ఆయన, ప్రతి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, కేవలం 12,000 ఉద్యోగాలే భర్తీ చేశారన్నారు. రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని చెప్పి, విద్యార్థులను మోసం చేశారని ఆరోపించారు. ఇప్పటికీ కాలేజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం దారుణంఅని విమర్శించారు. ప్రస్తుతం విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే సమయం దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. అరెస్టు అయినవారిలో బిఆర్ఎస్ మండలయువజన నాయకులు ఎల్లయ్య యాదవ్, చిన్న జంగయ్య,బాలకృష్ణ, బాలస్వామి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త: మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా అక్రమంగా అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కి తరలించడాని యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా జంగిలి యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కక్ష్య కట్టి అరెస్టు చేయడం ఏమాత్రం సబబు కాదని అన్నారు. సొంత పూచికత్తుపై బిఆర్ఎస్ నాయకులను పోలీసులు విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, లింగం ముదిరాజు, శేఖర్, శ్రీనివాసులు, సైదులు, జగన్ తదితరులు ఉన్నారు.

సిఐటియు నాయకుల అరెస్టు

మక్తల్, మార్చి22 ప్రభాతవార్త: కార్మికులు, ప్రజా సమస్యలపై శాంతి యుతంగా పోరాటంచేస్తున్న తమను అకారణంగాఅరెస్టు చేయడం సరికాదని, ప్రభుత్వం ఈ విధానాలకు ముగింపు పలకాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజు అన్నారు. శనివారం మక్తల్ మండలంలోని దాసరి దొడ్డిలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజుతో పాటు సిపిఎం మండల నాయకులు దాసరి ఎల్లప్పను మక్తల్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేస్తామన్నారు. అరెస్టుల తో తమఉద్యమాన్ని ప్రభుత్వంఆపలేదని అన్నారు. ప్రజలు,కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సామాజిక సేవా దృక్పథంతో విశిష్ట సేవలు ఆదర్శనీయం

లింగాల, మార్చి 22 ప్రభాతవార్త: సామాజిక సేవా దృక్పథంతో విశిష్ట సేవలు అందించడం ఆదర్శనీయమని తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతి శాఖ సంచాలకులు, రవీంద్ర భారతి ఆడిటోరియం పర్యవేక్షకులు మామిడి హరికృష్ణ అన్నారు. సామాజిక కార్యకర్తనూకల శంకర్ బాబును రవీంద్ర భారతిలో శనివారంఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా సామాజిక సేవా దృక్పథంతో విశిష్ట సేవలు అందిస్తూరాష్ట్ర జాతీయ స్థాయిలోపురస్కారాలు సత్కారాలు అందుకుంటూ డా. శంకర్‌బాబుఅందరికి స్ఫూర్తిదాయకంగా నిరుస్తున్నారని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలోనిధారారం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త డాక్టర్ శంకర్ బాబు పుట్టిన గడ్డపై మమకారంతో మాతృదేశమాతృభూమి రుణంతీర్చుకోవడానికి తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రాజమణెమ్మ ఫౌండేషన్ పేరిట సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందడం గర్వకారణం అని అన్నారు.

ఎంపీని కలిసిన కొత్తపల్లి వాసి

జడ్చర్ల ,మార్చి 22 ప్రభాతవార్త: మహబూబ్‌గర్ ఎంపీ డీకే అరుణను మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు ఓర్సు నరేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు వినతి పత్రం అందజేశారు. ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అమలు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

ఆక్రమణకు గురైన ఆలయ భూమి సర్వే

హద్దులు ఏర్పాటు చేసిన రెవిన్యూ అధికారులు

ఆక్రమణకు గురైన ఆలయ భూమి సర్వే చేస్తున్న సర్వేయర్ రాంబాబు, ఆర్ఐ అనిల్

లింగాల, మార్చి 22 ప్రభాతవార్త: మండలంలోని కోమటికుంట గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ సంబంధించిన ఇనాం భూమిని కొంత మంది ఆక్రమించుకుని వ్యవసాయం చేసుకుంటున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో శనివారం రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. ఆలయ చైర్మన్ ఎత్తపు లక్ష్మన్ రావు మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 165 లో 12.35 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన కొందరుఆక్రమించుకుని వ్యవసాయంచేసుకుంటున్నట్లు తెలిపారు. ఇట్టి విషయంపై ఆలయ చైర్మన్ లక్ష్మణ్‌రావు, గ్రామస్తులు కలిసి ఈ నెల10 తేదిన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా ఉన్నతాధికారులు తహసిల్దార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పోలీసుల సహకారంతో రెవిన్యూ అధికారులు సర్వేయర్ రాంబాబు,ఆర్ఐ అనిల్ గ్రామస్తుల సమక్షంలో ఆక్రమణకు గురైన భూమిని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. ఆలయ భూమిని ఆక్రమించుకున్న ఆక్రమదారుల మధ్య రెవెన్యూ అధికారుల మధ్యవాగ్వివాదం జరిగినప్పటికీ పోలీస్ సహకారంతో హద్దులు ఏర్పాటు చేశారు.

బీచుపల్లి ఆంజనేయ స్వామి సన్నిధిలోఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

ఇటిక్యాల / గద్వాల మార్చి 22 ప్రభాతవార్త : మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యులు ఆలయాన్ని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో డిఆర్ విజయ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయవద్దని వినతి

వెల్దండ, మార్చి 22 ప్రభాతవార్త: మండలంలోని రాఘాయిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్నను బదిలీ చేయవద్దని కోరుతూ శనివారం ఎంపీడీవో సత్యపాల్ రెడ్డికి గ్రామస్తులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శంషు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ కార్యదర్శి స్వప్న అన్ని విధాల కృషి చేశారని, గ్రామంలో అందరికీ అందుబాటులో ఉంటారని, కార్యదర్శి స్వప్నను ఎట్టి పరిస్థితుల్లో బదిలీ చేయకూడదని ఎంపీడీవోకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలోజంగయ్య, వెంకటయ్య, ఈదన్న, యాదగిరి, శివ, భీముడు, మల్లేష్ పాటు తదితరులు ఉన్నారు.

గుప్పుమ్మంటున్న గుడుంబా సారాయి

◆ పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

మద్దూర్, మార్చి 22 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో విచ్చలవిడిగా గుడుంబా సారాయి తయారు అవుతున్న ఎక్సైజ్ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సారాయి తాగి కొన్ని కుటుంబాలు రోడ్డుపైకి వస్తున్నాయి ఉదయం నుంచి సాయంత్రం వరకు సారాయి మత్తులో ఉండడం వలన మహిళలు నరకయాతన అనుభవిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురుఅంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సారాయిని అమ్మ వద్దని నిబంధన ఉన్న ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లుగా ఉంటున్నారని సమాచారం సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి సారాయిబట్టీలపై దాడులు నిర్వహించాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చిన్నచింతకుంట,మార్చి 22 ప్రభాతవార్త: మండలంలోని పల్లమర్రి గ్రామ సమీపంలోని ఊక చెట్టు వాగు నుంచి శుక్రవారం శుక్రవారం రాత్రి వేళల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున 5 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై రామ్‌లాల్‌నాయక్ తెలిపారు. పల్లమర్రి గ్రామానికి చెందిన అక్రమఇసుక రవాణా చేస్తున్నట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్